# నియోజకవర్గానికి కిషన్‌రెడ్డి ఏమి చేశారు?



బీఆర్‌ఎస్‌లో చేరిన న్యూ గాంధీనగర్‌కు చెందిన మహావీర్ యంగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నిలదీత
- బీఆర్‌ఎస్‌లోకి బతుకమ్మకుంటకు చెందిన 300 మంది మహిళలు

అంబర్‌పేట, అక్టోబర్ 13: నాలుగేండ్లుగా కేంద్ర మంత్రిగా ఉండి అంబర్‌పేట ప్రజలను ఏనాడూ పట్టించుకోని కిషన్‌రెడ్డి మళ్లీ వస్తాడని, ఆయన నవ్వులు చూసి మోస పోవద్దని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలను కోరారు. సంస్కారంగా నమస్కారం చేస్తూ బస్తీల్లో తిరగడానికి వస్తాడని, నియోజకవర్గం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మ కుంటకు చెందిన శోభారాణి ఆధ్వర్యంలో 300 మంది మహిళలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కార్యకర్తలను ఆదుకోని కిషన్‌రెడ్డి....**

ఎంపీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్ర మంత్రి పదవి పొందిన తర్వాత అంబర్‌పేట ప్రజలను, పార్టీ కార్యకర్తలను పూర్తిగా విస్మరించారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విమర్శించారు. కార్యకర్తలను కాపాడుకోలేని వ్యక్తి కిషన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అతని కోసం ఎంత పని చేసినా ఏమీ లాభం లేదని గ్రహించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధితో పాటు అంబర్‌పేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ నుంచి ఎక్కువ సంఖ్యలో బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లంబాడీల నృత్యం, చిన్నారుల నాట్యం ఎంతగానో అలరించింది. అలాగే ఏబీవీపీ నుంచి శివరామకృష్ణ, లంబాడి తండా నుంచి రఘు, సక్క, వినోద్‌ల ఆధ్వర్యంలో వంద మంది కూడా పార్టీలో చేఆరు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు పి.గెల్వయ్య, వి.రవీందర్‌రావు, జె.బాల్‌రాజు, శ్రీహరి, శేఖర్, కె.శ్రీనివాస్, కనివేట నర్సింగ్‌రావు, ధర్మరాజు, కోట్ల సంతోష్, భారతీరెడ్డి, పద్మజ, శారద, స్వర్ణలత, కావేరి, యూసుఫొద్దీన్, మల్లారెడ్డి, బాలకృష్ణగౌడ్, ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**కాలేరుకు మా మద్దతు..**

బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట న్యూగాంధీనగర్ వాసులు. మహావీర్ యంగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు. మొత్తం 50 ఇండ్లు. 70కుటుంబాలు. 400 ఓట్లు ఉన్నాయి. వీరంతా ఈ నెల 10వ తేదీన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి తమ అసోసియేషన్ సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని చెప్పారు. ఒక లెటర్‌ను కూడా ఇచ్చారు. శుక్రవారం స్వయంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను బస్తీకి పిలిపించారు. అసోసియేషన్ ప్రతినిధులంతా ఎమ్మెల్యేతో కలిసి టిఫిన్ చేసి అక్కడే ఏకగ్రీవంగా తీర్మానించి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వారంతా మూకుమ్మడిగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వారందరికీ గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమతో పాటు బస్తీవాసులమంతా కాలేరుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎ.వంశి, ఎ.సత్యనారాయణ, డి.వెంకటకృష్ణారెడ్డి, టి.సత్యనారాయణరాజు, పి.యాదయ్య, పి.బాలయ్య, ఎల్.రాంచందర్, జి.సత్యనారాయణ, రసూల్, ఎ.సరోజ, ఎ.నరేందర్, ఎ.శ్యామల, సుజాత, సుమిత్ర, డి.వి.లక్ష్మి, డి.మానస తదితరులతో పాటు బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు పి.గెల్వయ్య, జె.బాల్‌రాజు, శ్రీహరి, శేఖర్, బాబు, కోట్ల సంతోష్, టి.రమేశ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



మహిళలతో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## మధుసూదనాచారికి శుభాకాంక్షలు



తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ విశ్వకర్మ ఆత్మగౌరవ్ భవన్ ట్రస్టీ వి.దానకర్ణచారి ఆధ్వర్యంలో మధుసూదనాచారిని మార్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ్ భవన్ చైర్మన్ లాల్ కోట వెంకటాచారి, వైస్ చైర్మన్ కుందారం గణేశ్, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు మధన్‌మోహన్‌చారి పాల్గొన్నారు.**- కాచిగూడ,అక్టోబర్ 13**

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని డీఐఈఓ డి.వద్దన్న అన్నారు. ఇటీవల జరిగిన కబడ్డి పోటీల్లో చిక్కడపల్లిలోని అంబేద్కర్ కళాశాల విద్యార్థులపై కాచిగూడ ప్రభుత్వ జూనియన్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీప్రపంచంలో విద్యార్థులు ప్రతిభా పాటవాలను పెంచుకుంటేనే ప్రగతిని సాధించగలరని సూచించారు. ఈ కార్యకమంలో కాచిగూడ ప్రభుత్వ జూనియన్ కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎస్.ఆర్.స్వర్ణలత, సీనియర్ లెక్చరర్ వి.ప్రసాద్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. లక్ష్మయ్య గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు. **- కాచిగూడ, అక్టోబర్ 13**

## బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలి



పటేల్ నగర్‌లో బీఆర్‌ఎస్ మహిళా నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, అక్టోబర్ 13 : ఈ నెల 19 ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ కోరారు. శుక్రవారం అంబర్‌పేట పటేల్‌నగర్ లోని డివిజన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ మహిళానాయకురాళ్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19న సాయంత్రం మున్సిపల్ మైదానంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలకు అంబర్‌పేట డివిజన్ నుంచి పెద్ద ఎత్తున మహిళలు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ మహిళానాయకులు పాల్గొన్నారు.

## మహా బతుకమ్మ ఉత్సవాలకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలి

గోల్నాక, అక్టోబర్ 13 : ఈ నెల 20 వ తేదీన అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నిర్వహిస్తున్న మహా బతుకమ్మ ఉత్సవాలకు మహిళలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అంబర్‌పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీజేపీ మహిళా చైదన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, కార్పొరేటర్లు కన్నె ఉమారమేశ్‌యాదవ్, వై.అమృత తదితరులతో కలసి ఆయన హాజరై మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈనెల 19న మహా బతుకమ్మ ఉత్సవాలకు కేంద్ర మంత్రి స్మృతిఇరానీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రఘు



కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు

కాచిగూడ,అక్టోబర్ 13: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తానని కాచిగూడ నూతన ఆర్టీసీ డిపో మేనేజర్ టి. రఘు అన్నారు. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో-1లలో డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రఘును కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నియామిస్తూ ఆర్టీసీ ఉన్నాధికారులు ఉత్తర్వులు జారీచేయడంతో డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రయాణికులకు సమస్యలు తలేత్తినా, సందేహాలు ఉన్న, సలహాలకు ఈ 9959226130 నంబర్‌కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

కాచిగూడ, అక్టోబర్ 13: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనపొందుతూ మృతి చెందాడు.ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. కడపకు చెందిన పవన్‌కుమార్(26) ప్రవేటు ఉద్యోగి. శుక్రవారం ఉదయం మలక్‌పేట-కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా వచ్చిన రైలు ఢీకొనడంతో పవన్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు యువకున్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ పార్టీ జిమ్మిక్కులు



మాట్లాడుతున్న బీసీ సంఘం అధ్యక్షుడు భూపేశ్‌సాగర్

కాచిగూడ,అక్టోబర్ 13: అధికారం కోసం తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ జిమ్మిక్కులు చేస్తుందని,ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఆటలు సాగవని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్. భూపేశ్‌సాగర్ హెచ్చరించారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పార్టీ సీనియర్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య అనేక మంత్రి పదవులు చేసి, పీసీసీ అధ్యక్షునిగా, ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీలో పొన్నాల లక్ష్మయ్యకే తగిన గుర్తింపు లేకపోవడంతో పార్టీకి రాజీనామా చేశాడని, సీనియర్లకే గుర్తింపు లేనప్పుడు కార్యకర్తలకు ఏం గుర్తింపు ఉంటుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశెలితో కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారే యమునతీరే అన్న విధంగా తయారైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించే మేనిఫెస్టోలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం కన్వీనర్ రాజేందర్,యువజన సంఘం రాష్ట్ర బీసీ కన్వీనర్ టి.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి




సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్ యాదవ్

ఖైరతాబాద్, అక్టోబర్ 13 : దేశంలో బీసీల లెక్కలు తేలాలంటే జనగణనలో కులగణన చేపట్టాలని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ అధ్యక్షుడు మహేశ్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలను విస్మరిస్తున్నారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సమానవాటా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్స్ రామచంద్ర యాదవ్, వెంగల్‌రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కరాటే కల్యాణి యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఏపీ ప్రధాన కార్యదర్శి నరేందర్ యాదవ్, సలహాదారులు కుమార్ చౌదరి యాదవ్ పాల్గొన్నారు.